క్లుప్తంగా

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

● సీజీఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలచారి



తరిగొప్పుల: విద్యుత్ వినియోగదారులకు క్షేత్ర స్థాయిలో ఏర్పడే చిన్న చిన్న విద్యుత్ సమస్యలను త్వరితగతినా పరిష్కరించాలని టీజీఎస్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్వీ. వేణుగోపాలచారి అన్నారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోవోల్టేజీ, లైన్ షిఫ్టింగ్, డీటీఆర్‌ల ఏర్పాటు తదితర సమస్యలపై పలువురు వినియోగదారులు ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధిత అధికారులు, సిబ్బందికి ఆయన తగు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ లోడ్‌ని ఎప్పటికప్పుడూ పరిశీలించి తగుచర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ మెంబర్ కె.రమేష్, ఫైనాన్స్ మెంబర్ ఆర్.చరణ్‌దాస్, ఇండిపెండెంట్ మెంబర్ ఎం.రామారావు, డీఈ, ఏడీ, ఏఈలు పాల్గొన్నారు.

అభ్యంతరాలుంటే తెలపండి

● ఎంపీడీఓ నాగశేషాద్రిసూరి



కొడకండ్ల: మండలంలో పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలుంటే తెలియజేయాలని ఎంపీడీఓ నాగశేషాద్రిసూరి కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ అన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రచురించడం జరిగిందని, ఫైనల్ పబ్లికేషన్ ఈ నెల 17న చేయనున్నందున అభ్యంతరాలుంటే తెలపాలని కోరారు. సమావేశంలో ఎంపీఓ ఇందిర, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



దేవరుప్పుల: మండలంలోని అప్పిరెడ్డిపల్లెకు చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ భాషిపెల్లి దేవయ్య తదితరులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలుకు నోచుకోని సంక్షేమ పథకాల పేరిట తెలంగాణ ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి తేటతెల్లమైందన్నారు. అనంతరం పెద్దతండాలో బీఆర్ఎస్ నాయకుడు గుగులోత్ నర్సింహ కుమారుడు బిక్కన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢం సంతాపాన్ని వ్యక్తం చేశారు. సుందర్‌రామిరెడ్డి, రామ్‌సింగ్, బస్వ మల్లేషమ్, సోమన్న, సత్యం, యాకయ్యజీ తదితరులు పాల్గొన్నారు.

తుగ్లక్ పాలన సాగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

● మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి తుగ్లక్ పాలన సాగిస్తున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలతో అన్ని వర్గాల ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడాన్ని వ్యతిరేకిస్తూ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాజయ్య తెలంగాణ తల్లి విగ్రహానికి పుష్పాభిషేకం చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్, చల్లా చందర్‌రెడ్డి, తాటికొండ సురేష్‌కుమార్, గణేష్, లకావత్ చిరంజీవి, రాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: మండలంలోని చిన్నరామన్‌చర్ల గ్రామంలో గుండ మల్లేశం మృతి చెందాడు. కాగా, గురువారం బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యానాథ్ పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు. మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, నాయకులు కర్ణాకర్‌రెడ్డి, ఉర్మిళ, కావ్యశ్రీ, అయిలుమల్లు, బాపు, శ్రీనివాస్ ఉన్నారు.

కొన్నెలో..

మండలంలోని కొన్నె గ్రామంలో బీడీల మల్లేశం మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని గురువారం సామాజిక సేవాకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు. నాందేవ్, వెంకటనర్సయ్య, సత్యనారాయణ, దశరథ, రఘుపతి, రాములు, దాసు ఉన్నారు.

క్రీడలతో నాయకత్వ లక్షణాలు

● ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి



బహుమతులు అందుకున్న క్రీడాకారులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

దేవరుప్పుల: క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్‌లో సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాల ముగింపు సమావేశానికి ఎంపీడీఓ కె.లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని ఆణిముత్యాలను వెలికి తీసేందుకు క్రీడోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకూ మన ప్రాంత క్రీడాకారులు ఎదగాల ని ఆకాక్షించారు. అనంతరం జిల్లా స్థాయికి ఎంపికైన బాల బాలికలకు జ్ఞాపికలను అందించి క్రీడోత్సవాల్లో పాల్గొన్న పాఠశాలకు షీల్డులు అందించి అభినందించారు. క్రీడోత్సవాల ప్రోత్సాహక ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఎంఈఓ జి.కళావతి, కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు శ్రీరాములు, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు, విజయడెయిరీ జిల్లా అధ్యక్షుడు ధర్మారెడ్డి, పాఠశాల కరెస్పాండెంట్ పాండు కృష్ణ, ప్రిన్సిపాల్ స్వప్న, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కన్వీనర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి



మాట్లాడుతున్న రాజారెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వార్షికోత్సవాలకు పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్.రాజారెడ్డి అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో సీపీఐ మండల కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాజారెడ్డి మాట్లాడారు. సీపీఐ ఆవిర్భావం నుంచి నిరుపేదల పక్షపాతిగా పనిచేస్తుందన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా సుదీర్ఘంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. పార్టీ నాయకులు ఎండీ.రహ్మతుల్లా, ఎండీ.యూనస్, సముద్రాల రాజు, ఆశీర్వాదం, యాదగిరి, నాగరాజు, పృథ్వీరాజ్, సాయిలు, రంజిత్, ఎల్లయ్య పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠాపన పూజలు



బచ్చన్నపేట: మండలంలోని నారాయణపురంలో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయ ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన పూజలు గురువారం వైభవంగా నిర్వహించారు. వైదిక నిర్వాహకులు పడిగెల కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో పూజలు చేపట్టారు. గణపతి పూజతో ప్రారంభమై రుత్విక్ వరణం, దేవతా స్థాపనం, యాగశాల ప్రవేశం, సర్వదేవత హోమాలను నిర్వహించారు. ఈ పూజలు మూడు రోజుల పాటు సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

విరాళం

సీతారామంజనేయ ఆలయానికి గ్రామ వాసి, నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేశ్–కళ్యాణి దంపతులు రూ.11,116ల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మాసపేట జనార్ధన్‌రెడ్డి, అనిల్ ఉన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి



పాలకుర్తి: మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

పాలకుర్తి: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దుబ్బ తండాలో నిర్వహించిన తండాబాట కార్యక్రమంలో ఝాన్సీ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. కార్యకర్తలు, నాయకులు ప్రతీ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. చిట్యాల ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ మంజుల భాస్కర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి. కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ల ఆదినారాయణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వరాలయంలో పూజలు

పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శేష వస్త్రాలు, ప్రసాదం అందజేశారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ నజీర్‌ను ఝాన్సీరెడ్డి పరామర్శించారు. నజీర్ ఆరోగ్యపరిస్థితులన అడిగి తెలుసుకున్నారు.

కష్టపడిన వారికి గుర్తింపు

దేవరుప్పుల: కష్టపడిన కాంగ్రెస్ శ్రేణులకు తగిన గుర్తింపు అనివార్యంగా లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మండలంలోని కోలుకొండలో యువజన కాంగ్రెస్ నాయకుడు భాషంపల్లి సందీప్, పెద్దతండాలో గుగులోత్ బిక్కన్ మృతి చెందారు. కాగా, గురువారం బాధిత కుటుంబాలను ఆమె పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అనంతరం దేవునిగుట్టతండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నల్ల శ్రీరాములు, మార్కెట్ డైరెక్టర్ నల్ల సత్యనారాయణ, దావెర అనిల్ ఉన్నారు.

వక్ఫ్ బోర్డు స్థలాన్ని కాపాడండి



జనగామ రూరల్: మండలంలోని యాశ్వంతాపూర్ గ్రామంలో ఉన్న వక్ఫ్ బోర్డు స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి కాపాడి తమకు న్యాయం చేయాలని బాసూమియా, కుమారులు మహమ్మద్ ము క్రం పాషా, మహమ్మద్ అల్లా వుద్దీన్ కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కాగా, కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చేస్తా నన్నారని వారు తెలి పారు. మాజీ బీఆర్ఎస్ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ జాంగిర్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఏపీజీవీబీ ఇకనుంచి టీజీబీగా మార్పు

● మేనేజర్ స్రవంతి



జఫర్‌గఢ్: ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మేనేజర్ స్రవంతి

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు ఇక తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు చెందనున్నట్లు మేనేజర్ పి.స్రవంతి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో బ్యాంకు సిబ్బందితో కలిసి స్రవంతి గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక రాష్ట్రానికి ఒక గ్రామీణ బ్యాంకు ఉండాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇందుకనుగుణంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు చేయడం జరుగుతున్నదన్నారు. ఈ సేవలు జనవర 1 నుంచి అందుబాటులోకి రానున్నట్లు ఆమె తెలిపారు. బ్యాంకు పేరు మార్పిడి సందర్భంగా ఈ నెల 28 నుంచి 31 వరకు అన్ని శాఖల్లో బ్యాంకింగ్, ఆన్‌లైన్ లావాదేవీలు యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్ తదితర సేవలు అందుబాటులో ఉండవన్నారు. ఈ విషయాన్ని ఖాతాదారులు గమనించాలన్నారు. దీనికి రైతులు, మహిళా పొదుపు సంఘాల సభ్యులు, వ్యాపారస్తులు సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది మధు, లక్ష్మయ్య, రమ్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలకు అంతరాయం

తరిగొప్పుల: రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు శాఖలు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం అవుతున్న నేపథ్యంలో బ్యాంకు లావాదేవిలతో పాటు ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉండకపోవచ్చని ఏపీజీవీబీ మేనేజర్ ఎన్.సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

భవన ప్రారంభోత్సవానికి తరలిరావాలి

రఘునాథపల్లి: హైదరాబాద్‌లోని కోకాపేటలో నిర్మించిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ సంఘం నూతన భవనాన్ని ఈ నెల 14న ప్రారంభించనున్న నేపథ్యంలో కురుమ కులస్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని సంఘం జిల్లా నాయకులు గొరిగ రవి పిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రంలో కురుమ సంఘం నాయకులతో కలిసి ఆయన భవన ప్రారంభ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం పేర్ని రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కురుమ సంఘం జిల్లా నాయకులు ద్యావర యాకన్న, మాల యాకన్న, గొరిగ భాస్కర్, బర్మ సత్తయ్య, చేవెల్లి వెంకన్న, రాజు, భరత్, శ్రీను, బిక్షపతి, శ్రీనివాస్, బీరయ్య, మల్లయ్య, మహేందర్, అనిల్, బక్కయ్య, జయవర్దన్, ఆంజనేయులు, శ్రీశైలం, వీరమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళి

రఘునాథపల్లి: ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకుడు గాదె రమేశ్ (55)ఇటీవల గుండె పోటుతో మరణించిన విషయం విదితమే. కాగా, గురువారం ఖిలాషాపూర్‌లో జరిగిన దశదిన కర్మ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని రమేశ్ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు,, మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, డైరెక్టర్లు ఉన్నారు.

పరామర్శ

కొడకండ్ల: విద్యుదాఘాతంతో మంగ్యాతండాకు చెందిన శ్రీను మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబసభ్యులను గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించారు. శ్రీను మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నాయకులు పేరం రాము, సోమరాములు, సతీష్‌గౌడ్, శ్రీనునాయక్, వెంకన్న తదితరులు ఉన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



బచ్చన్నపేట: సర్వేను పరిశీలిస్తున్న సరిత



రఘునాథపల్లి: సర్వే చేస్తున్న పంచాయతీ కార్యదర్శి

● డిప్యూటీ సీఈఓ సరిత

బచ్చన్నపేట: జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని డిప్యూటీ సీఈఓ సరిత అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇంటింటా సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు 50 ఇళ్ల సర్వేను పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనాథ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్‌లు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

రఘునాథపల్లి: ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెళ్లి సర్వే చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సర్వే ప్రక్రియను తహసీల్దార్ మోహిన్స్‌ముజ్జబ, ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు పరిశీలించి పలు సూచనలు చేశారు.

బీమా పత్రాల అందజేత



బీమా పత్రాలు అందజేస్తున్న నాయకులు

బచ్చన్నపేట: మండలంలోని కట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ మూసిని సునీతరాజుగౌడ్ దంపతుల వివాహ వార్షికోత్సవ రోజు పురస్కరించుకుని గ్రామ ట్రాక్టర్, ఆటో డ్రైవర్లకు ఉచితంగా రూ.10లక్షల బీమాను చేయించారు. ఈ మేరకు గురువారం బీమా పత్రాలను డ్రైవర్లకు అందజేశారు. నాయకులు మూసిని ఎల్లయ్య, శ్రీశైలం, అశోక్, ఎర్ర శ్రీనివాస్, రాజు, ప్రశాంత్, ప్రవీణ్ , శ్రీకాంత్‌రెడ్డి, సతీష్, రవి, లింగం పాల్గొన్నారు.

శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలి

● హెచ్ఎం రమేశ్



పాలకుర్తి టౌన్: పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పాలకుర్తి టౌన్: విద్యార్థులు శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం ఓరుగంటి రమేశ్ అన్నారు. తెలంగాణ జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం పాలకుర్తి శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి ప్రతిభ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షలో మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్ మధుకర్ ఎం.శ్రీజలు ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారని చెప్పారు. ఈ నెల 28న జనగామలో జరిగే జిల్లా స్థాయి పరీక్షకు ఎంపికయ్యారని తెలిపారు. జీవశాస్త్ర ప్రతిభ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మండల కన్వీనర్ అన్నావజ్జుల నరసింహమూర్తి, గోపాల్, జీవశాస్త్ర ఉపాధ్యాయులు జయశ్రీ, కొండయ్య, రమేశ్‌బాబు, వరలక్ష్మి, బాబయ్య, నందకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

బచ్చన్నపేట: విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరాలంటే పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం బాలరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సెకండరీ పాఠశాలలో బయాలజీ టాలెంట్ టెస్టును నిర్వహించారు. ప్రథమ బహుమతి భార్గవి(పోచన్నపేట), ద్వితీయ బహుమతి కావ్య (కట్కూర్)లు గెలుచుకున్నారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ కల్నల్ నరేందర్‌రెడ్డి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ జిల్లా ప్రతినిధి గొట్టె కనుకయ్య, యాదగిరి, రామచెంద్రం, సుదీర్‌రెడ్డి, స్పందన, శ్రీనివాస్, జీవనకుమారి, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గీతా జయంతి



గీతా జయంతిలో పాల్గొన్న విద్యార్థులు

జనగామ: శ్రీమద్ భగవద్గీత ఆవిర్భవించిన శుభదినం పురస్కరించుకుని జిల్లా కేంద్రం బీరప్పగడ్డలోని సరస్వతి శిశుమందిర్‌లో గురువారం గీతా జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానాచార్యులు ఎ.బాల్‌నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ప్రముఖ్ చింతకింది కృష్ణమూర్తి, ప్రబంధకారిని సభ్యులు గునిగంటి రామకృష్ణ, బచ్చు బాల్‌నారాయణ, ప్రముఖులు మనిదీపిక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కృష్ణభగవానుడు, కురు క్షేత్ర యుద్ధం నాటి చిత్రపటానికి పూజలు చేసిన అనంతరం విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను ఆలపించారు. 5వేల సంవత్సరాల క్రితం శ్రీకృష్ణుడు అర్జునుడికి వేదజ్ఞాన సారాన్ని అందించి, జీవిత పరమావధి గురించి జ్ఞానోదయం చేసిన పవిత్రమైన రోజుగా ఏటా పూజలు చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆచార్యులు కొత్తపల్లి స్వప్న, క్రిష్ణవేణి, అర్చన, శిరీష, శ్వేత ఉన్నారు.

‘ఫుట్‌పాత్‌లపై డబ్బాలను తొలగించాలి’

జనగామ రూరల్: పట్టణంలో ఫుట్ పాత్‌లపై, డ్రెయినేజీలపై పెట్టిన డబ్బాలను వెంటనే తొలగించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ అన్నారు. గురువారం 16 వార్డు సంజయ్‌నగర్ శాఖ సమావేశం కొడిజాల అంజమ్మ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రకాశ్ పాల్గొని మాట్లాడారు. పట్టణంలో వ్యాపారులు మోరీలపై డబ్బాలు ఏర్పాటు చేసుకుని ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు మోరీలపై డబ్బాలు అడ్డుగా ఉండటంతో నీరంతా రోడ్డుమీదికి వస్తోందన్నారు. కల్యాణ లింగం, సౌందర్య, పద్మ, రాజు, లక్ష్మి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్‌కు వడ్లకొండ విద్యార్థిని



ప్రీతిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జనగామ రూరల్: ఇటీవల జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచిన వడ్లకొండ ఉన్నత పాఠశాల విద్యార్థిని గౌరగల్ల ప్రీతి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ మేరకు గురువారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ప్రీతిని అభినందించారు. వ్యవసాయ క్షేత్రాల వద్ద కరెంటు మోటార్లు ఆన్ చేసే సమయంలో చోటుచేసుకుంటున్న ప్రమాదాలను నివారించడానికి కుమారి గౌరగల్ల ప్రీతి స్టార్టర్‌ను ముట్టుకోకుండానే ఆన్ చేసే పరికరాన్ని తయారుచేసి ఇన్స్పైర్‌లో ప్రదర్శించింది. కార్యక్రమంలో స్వర్గం ప్రకాశం, ఉప్పలయ్య, యం.కనకయ్య, శ్రీధర్, సునీత, రాజు, తదితరులుపాల్గొన్నారు.

జిల్లా స్థాయికి ఎంపికైన గురుకుల విద్యార్థులు

కొడకండ్ల: ఈ నెల 18న జనగామలో నిర్వహించే జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు మండలకేంద్రానికి చెందిన తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనారు. గురువారం కొడకండ్ల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో గురుకుల పాఠశాలకు చెందిన పి.మోక్షజ ప్రథమ, బి.నాగవైష్ణవి ద్వితీయ స్థానం పొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

మల్లయ్య సేవలు మరువలేనివి

చిల్పూరు: రంగు మల్లయ్య శ్రీపతిపల్లి గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలేపల్లి రంజిత్‌రెడ్డి అన్నారు. మండలంలోని శ్రీపతిపల్లిలో గురువారం మల్లయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రంజిత్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో రంగు రమేష్, రంగు హరీష్, చల్ల రాజమహేందర్‌రెడ్డి, పసుల వెంకటేష్, నామాల మల్లేషం, ఊరడి సతీష్, కొయ్యడ రాందాసు, కావటి రాజు, గొంగిడి కృష్ణమూర్తి, గడ్డం సిద్ధయ్య, పొలబోయిన నరేష్ పాల్గొన్నారు.

శివాలయం అభివృద్ధికి కృషి



చిల్పూరు: పురాతన శివాలయం అభివృద్ధికి కృషి చేస్తానని చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. మండలంలోని పల్లగుట్ట గ్రామంలో కాకతీయుల కాలంలో నిర్మించిన పురాతన శివాలయాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శివాలయం ప్రాంగణంలో గ్రామస్తులతో కలిసి సమావేశం నిర్వహించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, శ్యాంసుందర్‌రెడ్డి, కేశోజు నిరంజన్, వెంకటస్వామి, చిర్ర వెంకటేశ్వర్లు, బాసెట్టి జయప్రకాష్, రత్నాకర్‌రెడ్డి, అశోక్‌పాల్, ఇసురం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భార్యపై దాడి చేసిన భర్తపై కేసు

చిల్పూరు: భార్యపై దాడి చేసిన భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్టకు చెందిన ఓర్సు ఉప్పలయ్య బుధవారం భార్య దుర్గమ్మపై దాడి చేసి గాయపర్చాడు. దీంతో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త ఉప్పలయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు.

20న కారు వేలం

స్టేషన్‌ఘన్‌పూర్: ఇటీవల ఓ కేసులో పట్టుబడిన ఇండికా కారు(నంబర్ ఏపీ 10 ఏహెచ్ 0954)ను ఈనెల 20న స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వేలం వేయనున్నట్లు సీఐ జి.వేణు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు వేలం పాట ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

అన్న ప్రసాద వితరణ

జనగామ రూరల్: లయన్స్ క్లబ్ జనగామ బి బాయిజ్ సభ్యుడు యాంసాని రోషన్ సంధ్య దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని ప్రెస్టెన్ ప్రాంగణం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు డి.శివశంకర్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

చిల్పూరు: మండల స్థాయిలో సీఎం కప్ పోటీలు నిర్వహించగా మండలంలోని పల్లగుట్ట ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికై నట్లు పాఠశాల హెచ్ఎం కేతిడి నర్సిరెడ్డి తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణలో విద్యార్థులను చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, పంచాయతీ కార్యదర్శి బాపునాయక్, పీఈటీ దేవ్‌సింగ్, యూత్ నాయకులు దార రమేష్, ఇసురం కృష్ణలు అభినందించారు. జిల్లా స్థాయికి ఎంపికైన వారిలో సంజు, ఆంజనేయులు, వరుణ్, సాయిచరణ్, రోహిత్, చరణ్‌తేజ, అభిషేక్, ఉత్తేజ్, నిహారిక, అరణ్య, ప్రీతి, హరిణి, సిరిచందన, ప్రణతి ఉన్నారు.

వర్గీకరణ అమలులో నిర్లక్ష్యం

● ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్

జఫర్‌గఢ్: ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రడపాక అదాం ఆధ్వర్యంలో ఎంఎస్పీ మండల నూతన కమిటీలను గురువారం ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా గాదెపాక మహేందర్‌మాదిగ, ప్రధాన కార్యదర్శిగా దాట్ల అనిల్‌కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులుగా దాట్ల శోభన్ మాదిగ, గొట్టె శంకర్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా ఇల్లందుల బాబు మాదిగ, అధికార ప్రతినిధిగా ఎడ్ల కొమురయ్య, ఉపాధ్యక్షులుగా ఇల్లందుల యాకనాథం, ఇల్లందుల యాదగిరి ప్రధాన కార్యదర్శి జోగు రత్నం మాదిగ, కార్యదర్శిగా రడపాక యాదగిరి మాదిగతో పాటు తదితరులు ఎన్నికైన వారిలో ఉన్నారు.

డ్రెయినేజీ ఇలా.. మురుగు వెళ్లేదెలా!



డ్రెయినేజీలో పేరుకుపోయి చెత్తాచెదారం

చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట వద్ద ఇటీవల నూతనంగా నిర్మించిన డ్రెయినేజీలో పలువురు చెత్తాచెదారాన్ని వేస్తున్నారు. దీంతో మురుగునీరు నిలుస్తోందని గుట్ట కింది ప్రజలు వాపోతున్నా రు. నీరు నిల్వ ఉండడంతో దోమలు, దుర్వాసనతో ఇబ్బందిపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు డ్రెయినేజీలో గ్రాసులు చెత్త వేయకుడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.